క్లుప్తంగా

ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలను ఓడించండి

నిజామాబాద్‌నాగారం: ప్రజావ్యతిరేక ప్రభుత్వాలను ఓడించాలని, ప్రలోభాలకు లొంగకుండా విచక్షణాజ్ఞానంతో మెరుగైన ప్రభుత్వాలు ఏర్పడేలా కృషి చేయాలని టీపీజేఏసీ కన్వీనర్ రవీంద్రనాథ్‌సూరి అన్నారు. నాందేవ్‌వాడలోని మల్లు స్వరాజ్యం మెమోరియల్ ట్రస్టు భవనంలో శనివారం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిగులు నిధులున్న తెలంగాణను బీఆర్‌ఎస్ ప్రభుత్వం అవినీతి అక్రమాలతో లక్షలకోట్ల అప్పులపాలు చేసిందన్నారు. నిరుద్యోగులు ఆశలపల్లకీలో నుంచి ఆత్మహత్యల బాట పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జేఏసీ భాస్కర్, షేక్ నజీర్, ఆశనారాయణ, శ్రీధర్, రాంమోహన్‌రావు, బాస రాజేశ్వర్, ఈవిఎల్ నారాయణ, షేక్‌హుస్సేన్, నర్రా రామారావు, మహమ్మద్ హీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

బోర్గాం(పి)లో ఉచిత వైద్యశిబిరం

మోపాల్(నిజామాబాద్‌రూరల్): నగరశివారులోని బోర్గాం(పి)లో మాదాల నరేశ్ జన్మదినం సందర్భంగా డాక్టర్ ఎస్ రిషికేశ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని శనివారం నిర్వహించారు. స్థానికులకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు మాదాల మహేశ్, చిట్టి సాయిరెడ్డి, సోమర్తి జలంధర్, బెండ లింగం, మహేందర్, శివ, కామర్తి సాయిరాం, దాయిని గణేశ్, భాను, చింటు, బీరప్ప యూత్ సభ్యులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అటవీక్షేత్రాలపై అవగాహన

సిరికొండ: మండల కేంద్రంలో ప్రతిభ హైస్కూల్ విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా తూంపల్లి అటవీప్రాంతాన్ని శనివారం సందర్శించారు. అటవీ సెక్షన్ అధికారులు గంగారెడ్డి, సాయికిరణ్‌లు అడవుల సంరక్షణ, అడవుల్లో సంచరించే జంతువులు, వాటి సంరక్షణపై అవగాహన కల్పించారు.జంతువుల కోసం నిర్మించిన నీటి కుంటలను సందర్శించారు. అటవీ ప్రాంతంలో ఉన్న కొత్త తిరుపతి ఆలయం వద్ద విద్యార్థులు మొక్కలు నాటారు. కరస్పాండెంట్ హరీశ్, డైరెక్టర్ స్వాతిగణేశ్, ఉపాధ్యాయులు ప్రదీప్, నాగేశ్, మైని పాల్గొన్నారు.

రాజ్యాంగంపై అవగాహన ఉండాలి

డిచ్‌పల్లి: రాజ్యాంగంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని రిటైర్డ్ ఎంఈవో నర్రా రామారావు పేర్కొన్నారు. మండలంలోని ధర్మారం(బి) తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో శనివారం రాజ్యాంగ ప్రచార ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారత రాజ్యాంగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ బి.సంగీత, బర్ధిపూర్ సొసైటీ చైర్మన్ రామకృష్ణ, వీడీసీ అధ్యక్షుడు తలారి సాయన్న విద్యార్థులు పాల్గొన్నారు.

భారత జాగృతి కన్వీనర్ల నియామకం



మోపాల్/జక్రాన్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): భారత జాగృతి సంస్థాగత నియామకాల్లోభాగంగా వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల్లో భాగంగా ప్రధానకార్యదర్శి నవీన్ ఆచారి, జిల్లా అధ్యక్షుడు అవంతిరావు సూచనల మేరకు గ్రామ కమిటీలను శనివారం నియమించారు. మోపాల్‌లో శనివారం నిర్వహించిన సమావేశానికి రూరల్ నియోజకవర్గ కన్వీనర్ మల్లెల సాయిచరణ్ ముఖ్యఅతిథిగా హాజరై కన్వీనర్, కో కన్వీనర్లను ప్రకటించారు. న్యాల్‌కల్ – హరీశ్‌రావు, కో కన్వీనర్ గా గంగారాం, అమ్రాబాద్ – మనోజ్‌కుమార్, కో కన్వీనర్‌గా రాజేశ్, కులాస్‌పూర్ తండా కన్వీనర్‌గా సంతోష్ నాయక్, శ్రీరాంనగర్ తండాకు ఆనంద్ నియమితులయ్యారు. జక్రాన్‌పల్లి మండలం మునిపల్లికి నరేశ్‌కుమార్, కేశపల్లికి గంగాధర్, మాదాపూర్‌కు మధుకర్, అర్గుల్‌కు మధుకర్‌రెడ్డి, బ్రాహ్మణ్‌పల్లికి గంగాధర్, పుప్పాలపల్లికి నవీన్, కొలిప్యాక్‌కు అజయ్, లక్ష్మాపూర్‌కు మహేశ్, సికింద్రపూర్‌కు రాజు, గన్యాతండాకు పీర్‌సింగ్‌ను నియమించారు.

బాజిరెడ్డికి ముదిరాజ్‌ల మద్దతు

ఇందల్వాయి/సిరికొండ: ఇందల్వాయిమండలంలోని పలు గ్రామాల్లో ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ శనివారం బీఆర్‌ఎస్ పార్టీ తరఫున ప్రచారం చేశారు. బాజిరెడ్డిని మూడోసారి గెలిపిస్తామని గన్నారం ముదిరాజ్ కులస్తులు పెద్దమ్మ ఆలయంలో జగన్‌కి హామీ ఇచ్చారు. ఎంపీపీ రమేశ్ నాయక్, పార్టీ మండల అధ్యక్షుడు దాసు, సొసైటీ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ దాసు, నాయకులు కుమార్, రఘు, మోహన్‌నాయక్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. సిరికొండ మండలం చీమన్‌పల్లి గ్రామస్తులు బాజిరెడ్డికి మద్దతు ఏకగ్రీవ తీర్మానం చేశారు. సర్పంచ్ పద్మ, రైతు సమన్వయ సమితి కన్వీనర్ శివారెడ్డి, ఉపసర్పంచ్ బన్నీ, రాజు, నాగపురం శ్రీనివాస్, జలంధర్‌రెడ్డి, జితేందర్, లింగారెడ్డి, ప్రభాకర్, సుధీర్, రమేశ్, నాగరాజు, మల్లారెడ్డి, నరేశ్, అజయ్‌రెడ్డి, సంపత్, రాజారెడ్డి, నర్సయ్య పాల్గొన్నారు.

కమల వికాసం ఖాయం

బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణ



ధన్‌పాల్‌కు ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు

సుభాష్‌నగర్: అసెంబ్లీ ఎన్నికల్లో ఇందూరు నగరంలో కమలం వికసించడం ఖాయమని, అన్నివర్గాల ప్రజల మద్దతు లభిస్తోందని బీజేపీ అర్బన్ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. నగరంలోని 35వ డివిజన్ హమాల్‌వాడి సాయిబాబా ఆలయం నుంచి ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ధన్‌పాల్ మాట్లాడుతూ.. నిజామాబాద్ అర్బన్‌లో ఏ డివిజన్‌కు వెళ్లినా ప్రజలు నీరాజనం పలుకుతున్నారన్నారు. బీజేపీపై ఉన్న అభిమానం ఎనలేనిదని, ట్రస్ట్ ద్వారా డివిజన్‌లోని చాలామంది పేదలకు సహాయసహకారాలు అందించానని గుర్తుచేశారు. ప్రజలు తనకు ఎదురొచ్చి సహాయాన్ని గుర్తు చేయడం సంతోషంగా ఉందన్నారు. నగరాన్ని పీఎఫ్ఐకి అడ్డాగా మార్చారని, గంజాయి విచ్చలవిడిగా దొరుకుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించి పంపిణీ చేయకుండా చేతులెత్తేశారని, అన్ని వ్యవస్థలను నాశనం చేశారని ఆరోపించారు. తాను పక్కా లోకల్ అని, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఇక్కడే ప్రజలకు సేవ చేసుకుంటానని తెలిపారు. పక్క నియోజకవర్గం నుంచి రాలేదన్నారు. కేసీఆర్ అవినీతి పెచ్చుమీరిపోయిందని, బీజేపీ అవినీతిరహిత పాలనను అందిస్తుందన్నారు. బీజేపీకి ఓటు వేసి గెలిపిస్తే నగరాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దుతానని హామీనిచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు ఎర్రం సుధీర్, గోపిడి స్రవంతిరెడ్డి, ఆమంద్ విజయ్‌కృష్ణ, పంచరెడ్డి లింగం, లక్ష్మీనారాయణ, పంచరెడ్డి ప్రవళిక, మాస్టర్ శంకర్, లాభిషెట్టి శ్రీనివాస్, ఆగమయ్య, కాశీనాథ్, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

మరోసారి ఆశీర్వదించండి

• **రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్**



బాజిరెడ్డికి గొర్రెపిల్లను బహూకరిస్తున్న యాదవులు

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ శనివారం నిజామాబాద్ రూరల్ మండలంలో ప్రజా ఆశీర్వాద యాత్రను ప్రారంభించారు. ఉదయం నుంచి రాత్రి వరకు మండలంలోని ముత్తకుంట, కొత్తపేట్, కొత్తపేట్ తండా, లింగితండా, మల్కాపూర్ తండా, గాంధీనగర్, మల్లారం, ధర్మారం, ధర్మారం తండా, చక్రధర్‌నగర్ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ముందుగా ముత్తకుంటలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు గ్రామస్తులు బోనాలతో ఘనంగా స్వాగతం పలికారు. కొత్తపేట్‌లో గౌడకులస్తులు మోకును బహుకరించారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తనను రెండుసార్లు గెలిపించారని మరోసారి ఆశీర్వదించి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. జిల్లాలో ఏకైక బీసీ ఎమ్మెల్యే ను తానేనని తనకు బీసీ సామాజికవర్గంతో పాటు అన్ని వర్గాల ప్రజలు అండగా ఉండి గెలిపించుకుంటే ఈ సారి సీఎం కేసీఆర్ చలవతో మంత్రి పదవి దక్కే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. పని చేసే వారికే పట్టం కట్టాలని, రూరల్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానన్నారు. మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరోగ్యశ్రీ కింద రూ.15 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని, తెల్ల రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఇంటి సభ్యులకు కేసీఆర్ బీమా కింద రూ.5లక్షల జీవిత బీమా అందజేస్తామన్నారు. రైతుబంధును ఏడాదికి రూ.10వేలు ఇస్తున్నామని, విడతల వారీగా రూ.16వేలకు పెంచుతామన్నారు. ఆసరా పింఛన్లు ఐదువేలకు పెంచుతామన్నారు. అర్హులైన మహిళలకు సౌభాగ్యలక్ష్మి ద్వారా నెలకు రూ.3వేలు అందజేస్తామన్నారు. బీఆర్‌ఎస్ రూరల్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, జెడ్పీటీసీ బొల్లంక సుమలత, ఎంపీపీ బానోత్ అనూష, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మీసాల మధుకర్, నాయకులు ముస్కె సంతోష్, ప్రవీణ్, ప్రేమ్‌నాయక్, జలంధర్, అన్నం సాయిలు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

‘రూరల్’లో కాంగ్రెస్‌కు ప్రజల నీరాజనం



భూపతిరెడ్డికి విరాళాన్ని అందజేస్తున్న బోర్గాం(పి) నాయకులు

అభ్యర్థి డాక్టర్ ఆర్ భూపతిరెడ్డి

మోపాల్(నిజామాబాద్‌రూరల్): నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ప్రజల మద్దతుతో కాంగ్రెస్ గెలుపు ఖాయమని ఆ పార్టీ అభ్యర్థి డాక్టర్ ఆర్ భూపతిరెడ్డి ఆశాభావం వ్యక్తంచేశారు. మండలంలోని నర్సింగ్‌పల్లిలోగల ఎస్ఆర్ఎస్ గార్డెన్, తన నివాసంలో శనివారం మోపాల్, రూరల్ మండలాల కార్యకర్తల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ.. ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు నీరాజనం పలుకుతున్నారని, తనను ఆశీర్వదించాలని, అందరికి రుణపడి ఉంటానని అన్నారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే మాయమాటలు చెప్పి మరోసారి అధికారంలోకి వచ్చేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ, కాంగ్రెస్ పార్టీకి మనమందరం ఓటు వేయాలని, కాంగ్రెస్ ఇచ్చిన మాట మీద నిలబడుతుందని అన్నారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డికి 2014 ఎన్నికల సమయంలో రూ.10 కోట్ల ఆస్తులు లేవని, ఇప్పుడు రూ.500 కోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఎమ్మెల్యేపై గ్రామాల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. మంచిప్ప రిజర్వాయర్ ముంపు బాధితులకు అండగా ఉంటామని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే పాత డిజైన్ ప్రకారమే ప్రాజెక్ట్ పనులు చేపడుతామన్నారు. కేవలం కమీషన్ల కోసమే డిజైన్ మార్చారని ఆరోపించారు. పోడు పట్టాలు అందజేస్తామన్నారు. పీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్, కిసాన్ ఖేత్ జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి, మండల అధ్యక్షుడు ఎల్లొల్ల సాయిరెడ్డి, ఎల్లయ్య, రాజేంద్ర ప్రసాద్, కొండూర్ రాజు, కుమార్‌రెడ్డి, చిలుక సాయిలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

మోపాల్ వైస్ ఎంపీపీ చేరిక

మోపాల్, రూరల్‌మండలాలకు చెందిన బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో కాంగ్రెస్‌లోచేరారు. వారికి భూపతిరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మోపాల్ వైస్ ఎంపీపీ అనితప్రతాప్‌సింగ్, మాజీ మండల అధ్యక్షుడు బోడ మహేందర్, మాజీ సర్పంచులు బర్మల్, విజయలక్ష్మీ, మాజీ వైస్ ఎంపీపీ రాజు, ధర్మారం ఉపసర్పంచి శ్రీనివాస్, సురేశ్, సుమారు వెయ్యిమందికి పైగా నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు.

రూ.లక్ష విరాళం

బోర్గాం(పి) గ్రామస్తులు స్వచ్ఛందంగా భూపతిరెడ్డికి రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపతిరెడ్డి గెలుపును ఎవరూ ఆపలేరని, అన్నివర్గాల మద్దతు ఆయనకు ఉందన్నారు. కాంగ్రెస్ నాయకులు శేఖర్‌రెడ్డి, మహేందర్, సుభాష్, అనిల్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, అశోక్, గంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నారాయణరెడ్డి, సాయిరెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాలను పెంపొందించాలి

నిజామాబాద్ అర్బన్: విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించేందుకు కృషి చేయాలని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శనివారం పిల్లల కోసం కమ్యూనిటీ మూమెంట్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమీప ప్రభుత్వ పాఠశాలలోని మూడు, నాలుగు, ఐదో తరగతి విద్యార్థులను వలంటీర్లు దత్తత తీసుకొని వారితో రీడింగ్, స్పీకింగ్ స్కిల్స్ అభివృద్ధి పర్చాలని రామ్మోహన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పిల్లల కోసం చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమంలో వలంటీర్లు తప్పకుండా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సతీశ్, సునీల్ రవి రాజ్ సుమలత విద్యార్థులు పాల్గొన్నారు.

6న జాబ్ మేళా

నిజామాబాద్ అర్బన్: ఈ నెల 6వ తేదీన గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు కళాశాలలో చదువుకొని ఉత్తీర్ణులైన 2022 – 23 యూజీపీజీ విద్యార్థులకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఐటీ టవర్స్ నిజామాబాద్ వారితో కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో భర్తీ చేసే పోస్టులకు అర్హులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు.

నేటి నుంచి ‘ఓపెన్’ తరగతులు

నిజామాబాద్ అర్బన్: ఈనెల 5వ తేదీ నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ తరగతులు ప్రారంభంకానున్నట్లు కేంద్రం కో ఆర్డినేటర్ రంజిత ఒక ప్రకటనలో తెలిపారు. రెండు, మూడు, నాలుగో సంవత్సరం సెమిస్టర్ తరగతులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5గంటల వరకు తరగతులు కొనసాగుతాయని తెలిపారు.

ఎన్సీపీ అభ్యర్థి నామినేషన్



ఇందల్వాయి: రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఇందల్వాయి దేవీతండాకు చెందిన శివారం మహరాజ్ ఎన్సీపీ తరఫున శనివారం నామినేషన్ దాఖలు చేశారు. ప్రజల సామాజిక సమస్యల పరిష్కారంతో పాటు గిరిజనుల ఐక్యతే ధ్యేయంగా, రూరల్ నియోజకవర్గాన్ని ఎస్టీలకు రిజర్వ్ చేయాలనే లక్ష్యంతో తాను ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు తనని ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. ఆయన వెంట గిరిజన నాయకులు, ఎన్సీపీ కార్యకర్తలు ఉన్నారు.

సహజవనరుల దోపిడీని అంతమొందిస్తాం



మాట్లాడుతున్న యెండల లక్ష్మీనారాయణ

సుభాష్‌నగర్: బాన్సువాడ నియోజకవర్గంలో సహజ వనరుల దోపిడీని అంతం చేసేందుకు అధిష్టానం తనకు సీటును కేటాయించిందని బీజేపీ బాన్సువాడ అభ్యర్థి యెండల లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. నగరంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. అసెంబ్లీ స్పీకర్‌గా చేసిన అభ్యర్థి ఓటమి చెందడం ఖాయమని, ఈ ఆనవాయితీ పోచారం శ్రీనివాస్‌రెడ్డి విషయంలోనూ కొనసాగుతుందన్నారు. బాన్సువాడ ప్రాంతంలో ఇసుక, ధాన్యం, కంకర, ఇతర సహజ వనరులతో ప్రజల సొమ్ము లూటీ చేసిన పోచారంను ప్రజలు తిరస్కరించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కొడుకులు చేసిన తప్పులకు తండ్రి విచారణ ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. బోధన్, బాన్సువాడ ప్రాంతాల్లో ఎమ్మెల్యేలు బినామీ పేర్లతో ధాన్యం స్కాములకు పాల్పడుతున్నారని, అధికార దాహంతో ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారని విమర్శించారు. బాన్సువాడ నియోజకవర్గంలో పోచారం శ్రీనివాస్‌రెడ్డికి ఇప్పటికే సన్ స్ట్రోక్ తగిలిందని, ఇద్దరు కుమారులు షాడో ఎమ్మెల్యేలుగా అవతారమెత్తి నియోజకవర్గాన్ని దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో సీనియర్ నాయకులు రుయ్యాడి రాజేశ్వర్, సుగుణ, న్యాలం రాజు, భరత్ భూషణ్, యెండల సుధాకర్, స్వామి యాదవ్, నారాయణ యాదవ్, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు



నిజామాబాద్ సిటీ: నగరంలోని గోల్‌హనుమాన్ దేవాలయం హుండీ ఆదాయాన్ని శనివారం లెక్కించారు. ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ బి కమల, ఆలయ కార్యనిర్వాహణాధికారి జి వేణు సమక్షంలో హుండీలను తెరిచారు. మొత్తం రూ.68,745 ఆదాయం సమకూరినట్లు కమల తెలిపారు. ఆలయ చైర్మన్ నీలగిరి రాజు, బూస శ్రీనివాస్, ఆలయ అర్చకుడు జయరాజ్ జోషి, సహస్రనామ పారాయణ భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు నీటి వృథాకు చెక్



తూము వద్ద ఇసుక బస్తాలు వేస్తున్న రైతులు

మోపాల్: మండలంలోని మంచిప్ప కొండెం చెరువు నీటివృథాను బాడ్సి, మంచిప్ప రైతులు, అధికారులు కలిసి అరికట్టారు. శనివారం తూము వద్ద ఇసుక బస్తాలు వేశారు. గత 20 రోజులుగా కొండెం చెరువు తూము షట్టర్ మరమ్మతుల కారణంగా నీరు వృథాగా వాగులోకి పోయింది. విషయాన్ని గ్రహించిన రైతులు పలుమార్లు అధికారులు, ప్రాజెక్ట్ నిర్మాణ సంస్థ సిబ్బందికి విన్నవించారు. అయినప్పటికీ ఎవరూ ముందుకు రాలేదు. దీంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేసి అధికారులను నిలదీశారు. రెండో పంటకు నీరు లేకుండా వృథాగా పోతుందని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్‌చేశారు. స్పందించిన అధికారులు, నిర్మాణ సంస్థ సిబ్బంది, రెండు గ్రామాల రైతులు నడుం బిగించి తూము వద్ద ఇసుక బస్తాలు వేసి నీటివృథాను అరికట్టారు. రైతులు గంగాధర్, శ్రీకాంత్, జగదీశ్, సాయిరాం, భూపతి, మోహన్, దేవీసింగ్, ఇరిగేషన్ లష్కర్లు, సిబ్బంది ఉన్నారు.

సంక్షిప్తం

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

ఖలీల్‌వాడి: మేడిగడ్డ కుంగిపోవడానికి బాధ్యులైన సీఎం కేసీఆర్‌తోపాటు ఇంజినీర్లు, సంబంధిత అధికారులపై సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అన్నారు. నగరంలోని పార్టీలో కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర సంపద కోట్లాది రూపాయలతో కట్టిన మేడిగడ్డతో పాటు, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నీటి నిలువ కోసం కాకుండా పర్యాటక కేంద్రాలుగా మారడానికి కారణమైన ప్రతి ఒక్కరి పైన చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. సీపీఐ జిల్లా నాయకులు బి రఘురాం, భానుచందర్, మహేశ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

సిరికొండ: బ్రెయిన్‌లో కొద్ది రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందిన గడ్కోల్ గ్రామానికి చెందిన లింగంపల్లి నర్సయ్య కుటుంబానికి డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్‌రెడ్డి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయనవెంట నాయకులు ఎలాల నవీన్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ డాక్యా, రంజిత్, రాజన్న తదితరులున్నారు.

బీఆర్‌ఎస్ కార్యాలయం ప్రారంభం

జక్రాన్‌పల్లి: మండలంలోని బ్రాహ్మణ్‌పల్లిలో ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని ఎంపీపీ కుంచాల విమల, జెడ్పీటీసీ తనూజారెడ్డి ప్రారంభించారు. సర్పంచ్ మాదరి లత, దేవరాజ్, ఎంపీటీసీ పోతే రాజు, సొసైటీ వైస్ చైర్మన్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

పార్టీలో చేరిక..

ధర్పల్లి: మండలంలోని దుబ్బాకలో చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీల చెందిన 60 మంది యువకులు శనివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, ఉప సర్పంచ్ ప్రతాప్‌గౌడ్, ఎంపీటీసీ గంగాధర్ తదితరులు ఉన్నారు.

బీఎస్పీలో చేరిక

సుభాష్‌నగర్: అక్షిత ఫౌండేషన్ ద్వారా జిల్లాతో పాటు వివిధ జిల్లాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఫౌండేషన్ చైర్మన్ సన్నీ రాపాక శనివారం బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ)లో చేరారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో బీఎస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్, ఎంపీ రాంజీ గౌతమ్, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆయనకు కండువా కప్పి ఆహ్వానించారు.

నిజాయితీ పరులకు ఓటు వేయాలి

నిజామాబాద్‌నాగారం: ప్రజలు తమ ఓటును అమ్ముకోవద్దని, నిజాయితీపరులకు వేయాలని తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌లాల్ కోరారు. వినాయక్‌నగర్ సంఘకార్యాలయంలో నిర్వహించిన ఓటు–వజ్రాయుధం అనే అంశంపై సదస్సు నిర్వహించారు.

భూపతిరెడ్డికి వీడీసీ మద్దతు

డిచ్‌పల్లి: మండలంలోని కమలాపూర్ వీడీసీ సభ్యులు రూరల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆర్.భూపతిరెడ్డికి సభ్యులు సంపూర్ణ మద్దతు తెలిపారు. యానంపల్లి రఘుపతి, వడ్ల మోహన్, కొప్పెర రాజేందర్, పెగ్గెర్ల గంగారాం, మల్లాయి గంగారాం, జమాలుద్దీన్, సాకలి లింబాద్రి, దేశెట్టి హన్మాండ్లు, బరుకుంట్ల సాయిలు, నల్ల బక్కన్న, గొల్ల శివ, గోపు సాయిలు, కొటాల సుబ్బయ్య, సిర్నాపల్లి నరేశ్ ఉన్నారు.

బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి..

ఖలీల్‌వాడి: నగరానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు చరణ్ కాంగ్రెస్‌లో చేరనున్నట్లు సమాచారం. ఆయన గతంలో ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షుడిగా, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడిగా, తెలంగాణ యూనివర్సిటీ అధ్యక్షుడిగా పనిచేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

శకుంతల దేవికి ఘననివాళి



సిరికొండ: అపర మేధావి, గణన యంత్రం, హ్యూమన్ కంప్యూటర్ శకుంతల దేవి 94వ జయంతిని మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి ప్రిన్సిపల్ నర్సయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె ప్రజ్ఞాపాటవాలను స్ఫూర్తిగా తీసుకోవాలని విద్యార్థులను ఆయన కోరారు.

ఉత్సాహంగా రన్నింగ్ పోటీలు



మెడల్స్, సర్టిఫికెట్లతో క్రీడాకారులు

నిజామాబాద్‌నాగారం: ఖైసర్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో మెమోరియల్ అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు. శనివారం ఖైసర్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో వర్ని చౌరస్తాలోని సర్దార్‌వల్లభాయ్ విగ్రహం నుంచి బోధన్ బస్టాండ్ వరకు 1600 మీటర్ల రన్నింగ్ పోటీలను నిర్వహించారు. అనంతరం నాగారంలోని రాజారాం స్టేడియంలో అథ్లెటిక్స్ విభాగంలో 100, 200, 400 , 600 , 800, 1000, 1200, 1500, 3000 మీటర్ల రిలే పోటీలను నిర్వహించారు. విజేతలకు మెడల్స్, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. జహీమ్, అన్వర్‌ఖాన్, సర్దార్, నరేందర్‌సింగ్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు. వన్ కిలోమీటర్ రోడ్ రేస్‌లో ధర్మారం సోషల్ వెల్ఫేర్ స్కూల్ సుహాత విన్నర్‌గా, నాగారంలోని మైనారిటీ స్కూల్‌కు చెందిన అరవింద్ రన్నర్‌గా నిలిచారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,200	వెండి (కిలో)	77,000
22 క్యారెట్స్	57,350	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	40	60
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	15	30	ఆలుగడ్డ	17	30
బీర్నీసుకాయ	50	75	గోబిగడ్డ	15	30
కాకరకాయ	30	60	గోబిపువ్వు	40	60
వంకాయ	30	60	బీట్‌రూట్	30	60
పాలకూర	50	70	కరివేపాకు	40	60
మెంతికూర	70	90	చామగడ్డ	40	60
కొత్తిమీర	60	80	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మా ఊరి పొలిమేర-2 -11.00.10.30 భగవంత్ కేసరి -1.30, 7.20 విధి(తెలుగు)-4.30
స్క్రీన్-2	లియో(తెలుగు)- 1.40 ,10.20 మా ఊరి పొలిమేర-2(తెలుగు)-4.40 ఘోస్ట్(తెలుగు)-7.30
స్క్రీన్-3	కీడా కోలా(తెలుగు)-10.40,1.40, 4.40, 7.30, 10.15

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	నరకాసుర(తెలుగు)-10.35 కోలా(తెలుగు)-1.35 7.40 భగవంత్ కేసరి(తెలుగు)-4.15 ఘోస్ట్(తెలుగు)-10.20
స్క్రీన్-2	మా ఊరి పొలిమేర-2(తెలుగు)-1.15, 7.30,10.20 -లియో(తెలుగు)-4.05
స్క్రీన్-3	మా ఊరి పొలిమేర-2 -10.30 విధి(తెలుగు)-1.20 టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)-3.45 కృష్ణ ఘట్టం(తెలుగు)-7.10
స్క్రీన్-4	శంకర్ దాదా ఎంబీబీఎస్ -9.40 ఘోస్ట్(తెలుగు)-1.15 నరకాసుర(తెలుగు)-4.10 లియో(తెలుగు)-7.10 భగవంత్ కేసరి(తెలుగు)-10.35
దేవి	మా ఊరి పొలిమేర-2(తెలుగు)
నటరాజ్	టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)
లలితామహల్	భగవంత్ కేసరి(తెలుగు)
విజయ్	కీడా కోలా(తెలుగు)